జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే మనందరి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీనామా చేసిన వలంటీర్లతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విన్నవించాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇప్పటివరకు వస్తున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగుతుంటే చంద్రబాబు జనసేన, బీజేపీతో జట్టు కట్టాడన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యంకానీ హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. చంద్రబాబు ఎంత మందితో పొత్తు పెట్టుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

యాడికి మండల కేంద్రంలోని 16వ వార్డుకు చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఖాజా, అలీ, బాషా, షరీఫ్, ఎస్ ఖాజా, వెంకటేష్, ఆంజనేయులు, షేక్ బాషా, రవి, లంకేష్, జీవన్‌తో పాటు మరో 3 కుటుంబాలు ఉన్నాయి. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరామన్నారు. ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా, శంకర్ నారాయణను ఎంపీగా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకట నాయుడు, నాగరాజు, రామమోహన్ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి రామాంజుల రెడ్డి, శివకేశవ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సాంబశివుడు, పెద్దపేట లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.





ఎ.కొండాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు , వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న వీరాంజనేయులు

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

• శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

పుట్లూరు: సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు కోరారు. గురువారం ఆయన మండలంలోని ఎ.కొండాపురం గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. పార్టీలు, కులాలకు, వర్గాలకు అతీతంగా పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడంతో పాటు ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టి మన పిల్లల అభ్యున్నతికి జగనన్న కృషి చేశారన్నారు. గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉన్న గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలను అందుకునేలా శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను నియమించారన్నారు. ప్రభుత్వ పాలనను సీఎం జగన్ గ్రామాలకు తీసుకువచ్చారన్నారు.

పెద్దల ఆశీర్వాదాలను మరువని వీరా

గ్రామాల్లో ప్రచారం చేస్తున్న సమయంలో అవ్వాతాతలు ఎక్కడ కనిపించినా వీరా ఆశీర్వాదాలు తీసుకుంటుండడం అందరినీ ఆకర్షిస్తోంది. పెద్దలపై అతడికి ఉన్న గౌరవం, ప్రేమ, ఆప్యాయత ఇందుకు నిదర్శనమని ఆయా గ్రామాల్లోని ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం విశేషం.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వీరా చెరగని నవ్వుతో జగనన్న చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో దూసుకపోతున్నారు. మరోవైపు పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలతో మమేకమౌతున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు నాగేశ్వరరెడ్డి, కేశవనాయుడు, కంచెం శ్రీనివాసులరెడ్డి, నారాయణస్వామి, రాజశేఖర్, చంద్ర, వెంకటనాయుడు, హరి, రమణాయాదవ్, నాగముణి, కేశవ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇళ్ల పట్టాలిచ్చినా జేసీకి ఏడుపే..



హరిజన వాడ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: పేద ప్రజలకు ఏనాడు ఒక పట్టా ఇవ్వని జేసీ ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ తరఫున 6 వేల ఇళ్ల పట్టాలిస్తే ఏడుస్తున్నాడని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మండిపడ్డారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్, హరిజనవాడ, ఆంజనేయస్వామి మాన్యం, నందలపాడులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్‌లో జేసీప్రభాకర్‌రెడ్డిపై ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలకు పట్టాలిచ్చి ఇళ్లను కట్టిస్తోందన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చడం ఇష్టం లేని జేసీ మున్సిపల్ స్థలం పేరుతో అడ్డంకులు సృష్టిస్తూ కోర్టును ఆశ్రయించి పేదల ద్రోహిగా మారాడన్నారు. హరిజనవాడలో దళితులు, పేద ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు వైఎస్సార్ అర్బన్ క్లినిక్‌ను నిర్మించినా ఓర్చుకోలేక పోయారన్నారు. ఆంజనేయస్వామి మాన్యంలో వందలాదిమంది కూలీలు, కార్మికలకు ఇళ్ల పట్టాలివ్వడానికి ప్రయత్నిస్తే కోర్టును ఆశ్రయించి వారికి ఇళ్ల పట్టాలు రాకుండా జేసీ అడ్డుపడ్డాడని మండిపడ్డారు. దళితులు, పేద ప్రజలంటే జేసీకి ఇష్టముండదన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి తీసుకున్న మతిలేని నిర్ణయాల వల్ల వేలాది మంది కార్మికులు బజారున పడ్డారన్నారన్నారు. జేసీ వల్ల గ్రానైట్ యూనిట్లు, కడప స్లాబ్ యునిట్లు అత్యధికం మూతపడ్డాయన్నారు. ఇందులో పనిచేసే కార్మికులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల వల్ల బాగుపడ్డారన్నారు. జేసీ శకం ముగిసిందని, మీరందరూ మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే తాడిపత్రి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రోడ్‌షోలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను ఎమ్మెల్యే వివరిస్తున్న సమయంలో పెద్ద ఎత్తున కేకలు వేస్తూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. రోడ్ షోకు మొదటి రోజుకంటే భారీగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్‌సీపీదే విజయం



నీలాంపల్లిలో వీరాంజనేయులుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బుక్కరాయసముద్రం: టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్‌సీపీనే విజయం సాధిస్తుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని నీలాంపల్లిలో ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తిపోయింది. ఎక్కడ చూసినా ప్రజలు అభిమానంతో వీరాను పూలమాలలతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు అడ్డుపడుతున్నాడన్నారు. సంక్షేమ పథకాలను జగనన్న ప్రారంభిస్తే వాటిని పేదలకు అందకుండా కోర్టులకు వెళ్లి కేసులు వేస్తూ పేదల నోట్లో మట్టి కొట్టాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు, మోసాలతోనే సరి పెట్టుకున్నారన్నారు. జగనన్నను ఒంటిరగా ఎదుర్కోలేక జనసేన, బీజేపీ పార్టీలను జత కట్టుకుని కూటమిగా వస్తున్నారన్నారు. నోటికి వచ్చిన హామీలిస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఆయన హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అధికారంలోకి వచ్చాక జగనన్న 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగనన్న చేపట్టిన పథకాల వల్లే రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, శంకరనారాయణను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు మాబున్ని, శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాయకులు ఆలూరు రమణారెడ్డి, రాధామనోహర్‌రెడ్డి, నాగలింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, సూర్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి



ఓటు అడుగుతున్న పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేసి మరోసారి గెలిపించాలని పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 24, 25వ వార్డులో గురువారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డితోనే తాడిపత్రిలో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, పేరం ఆది, నాగార్జునరెడ్డి, శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగన్



ఓటు అడుగుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని యల్లనూరు రోడ్డులో గురువారం ఆయన ప్రచారం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల్లోకి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని యజమానులను కోరారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధికి అటంకం కలిగించేందుకు టీడీపీ నాయకులు కోర్టులను అశ్రయిస్తున్నారన్నారు. అధికారం కోసం టీడీపీ నాయకులు అడ్డదారులను తొక్కుతున్నారని మండిపడ్డారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా సీఎం జగన్ ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు.

పల్లెల్లో జోరుగా ప్రచారం



యల్లనూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు: మండలంలోని యల్లనూరు, పాతపల్లి, జంగంపల్లి, వెన్నపూసపల్లి, గొడ్డుమర్రి , చింతకాయమంద తదితర గ్రామాల్లో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి శింగనమల ఎమ్మెల్యేగా వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జాఫర్, హాజీవలి, చేటప్ప, రమణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు



రామభూపాల్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: నియోజకవర్గ వ్యాప్తంగా 274 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అలాగే నియోజవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించామని తాడిపత్రి ఎన్నికల రిటర్నరింగ్ అధికారి ఓ.రామభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన ఎన్నికల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కోసం 15,300 మంది సిబ్బందిని నియమించామన్నారు. అలాగే పోలింగ్ అధికారులు 316 మంది, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు 329 మంది, మైక్రో అబ్జర్వర్లు 106 మంది విధుల్లో ఉంటారన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఓటు వినియోగించుకోవాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు కల్పిస్తామన్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వీడియో గ్రాఫర్ల ద్వారా, మైక్రో అబ్జర్వర్లు వెబ్‌కాస్టల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటామన్నారు. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకునేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆంజనేయులు, అర్బన్ సిఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఆశీర్వదించండి



యాడికి రాఘవేంద్ర కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలా రమేష్ బాబు



బోగాలకట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి

యాడికి: నియోజక వర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నో మంచి పనులు చేశారని, మళ్లీ ఆయనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు బాలా రమేష్‌బాబు కోరారు. మండలంలోని బోగాలకట్ట గ్రామం, మండల కేంద్రంలోని నారాయణ స్వామి, రాఘవేంద్ర కాలనీలో వారు ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగరూరు సర్పంచు రుక్మాందరెడ్డి, నాయ కులు హనుమంత రెడ్డి, శంకర్, సుబ్బారెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



శింగనమలలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శింగనమల: ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులుకు మద్దతుగా గురువారం మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. మండలంలోని శింగనమల, సోదనపల్లి, మట్లగొంది, సలకంచెరువు, నాయనవారిపల్లి, రాచేపల్లి, నిదనవాడ, తరిమెల, కల్లుమడి, గుమ్మేపల్లి, ఆకులేడు, లోలూరు, వెస్ట్ నరసాపురం, సీ.బండమీదపల్లి, పెరవలి, జూలకాల్వ, కొరివిపల్లి, ఉల్లికల్లు, నాగులగుడ్డం తండా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీతోనే దళితుల అభ్యున్నతి



కమలపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే దళితులకు మేలు జరిగిందని జిల్లా అధికార ప్రతినిధి హనుమంతు మాదిగ అన్నారు. గురువారం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు మండలంలోని నిట్టూరు, కమలపాడు, చింతలాయ పల్లె, ఈరన్నపల్లె, రామన్న గుడిసెలు గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు డిప్యూటీ సీఎం పదవులు, మరెన్నో నామినేటెడ్ పోస్టులను కేటాయించారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుళ్లాయప్ప, ఆది, నాగరాజు, రామాంజనేయులు, చిన్న రాముడు, కేశవ, శిలువయ్య, అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు ఆదా చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సహదేవరెడ్డి

బుక్కరాయసముద్రం: రైతులు పంట పొలాల్లో వర్షం నీరు ఆదా చేసుకోవాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానంలో అఖిల భారత సమన్వయ మెట్ట వ్యవసాయ పరిశోధనా పథకం కింద వాతావరణానికి అనువైన జీవన విధానం అనే నినాదంతో వర్షం నీటి నిల్వ చేయడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రెడ్డిపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ఇంజినీరు భాస్కర్‌రావు, భూసార శాస్త్రవేత్త డాక్టర్ నజరాజ్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ లక్ష్మన్, డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ



గార్లదిన్నెలో నారాయణరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ నాయకులు



తాడిపత్రిలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన గంగాధర్, కంబగిరిస్వామి, భాస్కర్, మల్లికార్జునరెడ్డి, మల్లేశ్వరరెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై, ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతుగా గెలిపించుకునేందుకు పార్టీలో చేరామని వారు ప్రకటించారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలో 8 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గురువారం వైఎస్సార్‌సీపీ నాయకుడు, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి పార్టీలో చేరిన రాముడు, రవి, మహేష్, సురేష్, రామాంజనేయులు, శివ, మనోహర్, కృష్ణ తదితరులకు కండువాలు కప్పి వైఎస్సార్‌సీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలోకి చేరామన్నారు.

శింగనమల: మండలంలోని పెరవలికి చెందిన టీడీపీ నాయకుడు, గ్రామ వైస్ సర్పంచ్ అట్టే ఆదినారాయణతో పాటు, పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గురువారం అనంతపురంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ తన క్యాంపు కార్యాలయంలో కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటనారాయణ

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ వెంకటనారాయణ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించాలన్నారు. పైపులైన్ లీకేజీలు లేకుండా మరమ్మతు చేయించాలన్నారు. గ్రామాల్లో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

పుట్లూరు: మండలంలోని బాలాపురం, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను శుక్రవారం ఎంపీడీఓ దస్తగిరి తనిఖీ చేశారు. ఎంఈఓ శ్రీదేవి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ చేయించుకోండి

బుక్కరాయసముద్రం: మండలకేంద్రంలోని సహకార సంఘం సొసైటీ బ్యాంక్‌లో రైతులు ఈ–కేవైసీ చేయించు కోవాలని సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, సీఈఓ ముస్తాఫా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు

ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం



ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి



ప్రచారంలో పాల్గొన్న పెద్దకోడలు సాయి అమృతారెడ్డి,



ఓటు అడుగుతున్న చిన్నకోడలు మౌనామృతారెడ్డి

తాడిపత్రి రూరల్/టౌన్: ఎమ్మెల్యే పెద్దారెడ్డి విజయం కోసం గురువారం కుటుంబ సభ్యులు ప్రచారం ముమ్మరం చేశారు. పట్టణంలోని సీబీరోడ్డులో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, కాలువగడ్డలో పెద్దకోడలు సాయి అమృతారెడ్డి, ఆంజనేయస్వామి మాన్యంలో చిన్న కోడలు మౌనామృతారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుసరిస్తున్న విధానాలను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మొద్దన్నారు. అలాగే మండలంలోని ఊరుచింతల, పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో మౌనామృతారెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, చంద్ర, ఆదిశంకర్‌గౌడ్, ప్రభాకర్, హరినాథరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, క్రిష్ణమూర్తిరెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వెయ్యండి



చందనలో మాట్లాడుతున్న సీఐ నాగార్జున రెడ్డి

యాడికి: ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని యాడికి సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. మండలంలోని రాయలచెరువు, చందన, కేశవరాయునిపేట, లక్షుంపల్లె గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి గురువారం కవాతు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో తగాదాలు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక పోలీసులు, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ఫ్యాక్షన్ గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని యాడికి సర్కిల్ సీఐ రోషన్ సూచించారు. గురువారం మండలంలోని పెద్దవడుగూరులో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

తాడిపత్రి డివిజన్

9912220722, 9010223701

9912220732, 9010588846